18 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు : 13

# మొదలైన హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పనులు

- రహదారి పనులను రెండేళ్లలో పూర్తి చేస్తాం
- నేనే తెచ్చిన హైవేను నేనే పూర్తి చేయిస్తా
- వంపుల రోడ్డు లేకుండా చర్యలు తీసుకుంటాం
- బాధిత కుటుంబాలను ఆదుకుంటాం
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



2లో

# రైతు భరోసాపై మాట్లాడే అర్హత కేసిఆర్,కేటీఆర్‌లకు లేదు

- ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన పాపం బీఆర్ఎస్‌దే
- రీజినల్ రింగ్‌రోడ్ అమ్మి రైతు భరోసా అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది
- రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం : ఏఎమ్‌సి పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): రైతు భరోసాపై మాట్లాడే అర్హత కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు లేదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన విమర్శించారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మి గార్డెన్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతాంగ ఓట్ల కొరకు ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే రీజినల్ రింగ్ రోడ్డును అమ్మి రైతుబంధు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. మిగతా 2లో

# సీఎం కప్ క్రీడా పోటీలు

- యువ క్రీడాకారులకు గొప్ప అవకాశం - జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్ - 2024 పోటీలను నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి గోపాల్ రావు తెలిపారు. ఈ పోటీలు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాలుగు దశల్లో నిర్వహించబడతాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ వెల్లడించారు. యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఈ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పోటీల దశలు ఇలా ఉన్నాయి: గ్రామపంచాయతీ స్థాయిలో పోటీలు డిసెంబర్ 7 నుంచి 8 వరకు జరుగుతాయి. ఇందులో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగా వంటి క్రీడలు నిర్వహించబడతాయి. విజేతలకు మెరిట్ సర్టిఫికేట్లు, పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేస్తారు. మిగతా 3లో

### ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల

# ప్రజాధనం వృధా....

- పట్టించుకునే వారు లేక కొత్తపల్లి తాండ నర్సరీలో ఎండుతున్న మొక్కలు






చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి తండాలో పట్టించుకునే నాథుడు లేక హరిత హారం ద్వారా గ్రామాలు పచ్చగా ఉండాలని చెప్పడానికే తప్ప, నర్సరీలో ఎండి పోతున్న మొక్కలు దర్శన మిస్తున్నాయి. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల శ్రమ, లక్షల రూపాయల ప్రజాధనం మట్టిపాలు అవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోతున్న గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వాటి వైపే చూడడం లేదని నర్సరీ లో ఉన్న 10 వేల మొక్కలని ఎండ పెడుతున్నారు. ప్లాస్టిక్ కవర్ అందులో మట్టి,తప్ప మొక్కలన్నీ ఎండిపోయాయి.మొక్కలు నాటడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. మిగతా 3లో

# సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీని వెంటనే పూర్తి చేయాలి

- ఎలాంటి తప్పులు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబాల సర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేసి పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న డేటా ఎంట్రీని బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తి చేసిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో పొందపరచడం జరుగుతున్నదని ఈ వివరాలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు ఇచ్చిన పూర్తి సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త పడుతూ పూర్తి స్థాయిలో డేటా ఎంట్రీ చేయాలని ఆయన పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర, ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే డేటా ఎంట్రీని చేపట్టినట్లు మున్సిపాలిటీలో కూడా డేటా ఎంట్రీని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులకు అడిగి క్లియర్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ విక్రంసింహా రెడ్డి తోపాటు రెవిన్యూ,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
5 డిసెంబర్ 2024

# రైతు భరోసాపై మాట్లాడే అర్హత కేసిఆర్,కేటీఆర్‌లకు లేదు








**మొదటిపేజీ తరువాయి...** గత పాలకులు 70 వేల కోట్ల అప్పులు చేస్తే తెలంగాణ ప్రత్యేక రాషర్ట ఏర్పాటు అనంతరం బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 7లక్షల కోట్ల అప్పులు ఎందుకు చేశారో బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని జూపల్లి డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో మూడువేల కోట్ల రూపాయల రైతు బంధు అందించిందని, కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని, ఏక కాలంలో 2లక్షల రూపాయల లోపు రైతురుణమాఫీ చేయకుంటే వారిచ్చిన రైతు బంధు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓ లెక్క కాదని మంత్రి చెప్పారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందిస్తామని ఆయన ప్రకటించారు. బిఆర్ఎస్ పాలనలో రైతులకు పంట నష్టపరిహారం అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు అందివ్వడమే కాక పంటల భీమా కోసం 1300 కోట్లు కేటాయించినట్లు వివరించారు. గత పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ కేఎల్ఐను లక్షల కోట్లు ఖర్చు చేసి ఎందుకు పూర్తి చేయలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 70 లక్షల కేటాయించినట్లు ప్రకటించారు తప్ప ఒక్క రూపాయి కూడ ఎందుకు కేటాయించలేదని జూపల్లి ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసిన అప్పుల పాపానికి ఏడాదికి 6500 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ, విద్యుత్ బకాయిలు1000 కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా పదవీబాధ్యతలు చేపడుతున్న ఆమనగల్లు వయవసాయ మార్కెట్‌కమిటి నూతనపాలకవర్గం కరీంనగర్ జిల్లా ముల్కనూర్ మార్కెట్ సొసైటీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. దేశానికి ఆదర్శంగా నిలిచి ప్రతి రైతు అవసరాలను తీర్చే సొసైటీగా మంచి గుర్తింపు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, తాము ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికి 2లక్షల రూపాయలలోపు రుణమాఫీ చేయడమే కాకుండా పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకొని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ముఖ్యమని ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలనకు పాతర వేసిన బిఆర్ఎస్, కొన్ని పత్రికలు ప్రభుత్వం పై విషం కక్కుతూ అసత్య ప్రచారం చేస్తున్నాయని, వాటిని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని మంత్రి పిలుపు నిచ్చారు.

రైతుసంక్షేమమే ధ్యేయంగా ఏఎంసి పాలకవర్గం పనిచేయాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి
ఆమనగల్లు వ్యవసా మార్కెట్‌కమిటి నూతన పాలకవర్గ పదవీ ప్రమాణ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే వారికి తగిన సమయంలో పదవులు, అవకాశాలు, గుర్తింపు కచ్చితంగా వస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవ చేసిన యాట గీత నర్సింహ్మా సేవలను గుర్తించి వారికి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించారని ఆయన వివరించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్‌కమిటీ నూతన పాలకవర్గం పనిచేసే పదవులకు వన్నె తీసుకురావాలని ఆయన సూచించారు. కే ఎల్ ఐ డి-82 ఉపకాలువ ద్వారా వచ్చే పంట నాటికి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్‌శాఖ ద్వారా త్వరలో ప్రభుత్వం 300 కోట్ల రూపాయలను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి, టిపిసిసి అధికారప్రతినిధి, పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్‌లు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు అవకాశాలు వస్తాయని, ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు, రైతుల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా యాట గీతా నర్సింహ్మా, వైస్ చైర్మన్, డైరెక్టర్లచే జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.డి రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు మండల పరిషత్ ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఏడిఏ ఆదిలక్ష్మి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పనులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4)ః హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులు మొదలయ్యాయని, రెండేళ్లలో పూర్తి చేస్తామని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నక్కలపల్లి రాములు, దామరిగిద్ద కృష్ణ, శ్యామల సుజాత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2017లో 5మంది ఎంపీలు తెలంగాణలో జాతీయ రహదారులు కావాలని అడగడంతో 14 హైవేలు మంజూరు చేసిందని, అన్ని హైవేలల్లో 80శాతం వరకు పూర్తయ్యాయని, చేవెళ్ల బీజాపూర్ హైవే మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని, గత ప్రభుత్వం భూసేకరణ చేయకుండా ఏడేళ్లు నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జాతీయ రహదారులు పూర్తయ్యాయని, బీజాపూర్ హైవేపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో చర్చించినట్లు, పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగిందని, వారంలో ప్రారంభిస్తామని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రంగారెడ్డి జిల్లాపై చిన్నచూపు చూసిందన్నారు. రంగారెడ్డి జిల్లా నిధులు తీసుకుని ఎక్కడో అభివృద్ధి చేసుకున్నారన్నారు. కేంద్రం ఇచ్చిన హైవేకు భూసేకరణ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. రోడ్డు వంపులు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు వంపులతో ఉంటే స్పీడ్‌గా వెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోనే వంపులతో ఉన్న మొట్టమొదటి హైవే ఇదేనని, వాహనదారులు భద్రంగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. రైతులు పండించిన కూరగాయాలను రోడ్డు పక్కన కొద్ది దూరంలో అమ్ముకునేందుకు స్థలం కేటాయించేలా కేంద్ర మంత్రి నిత్కిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్తానని, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాస్తానని తెలిపారు. హైవే దురదృష్టంతో ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయని, వంపులతో రోడ్డు లేకుండా చేయాలన్నదే తన కృషి అని తెలిపారు. చెట్ల కోసం కేసులు వేసేవారికి ఈ ప్రాంత ప్రజల బాధాలు కనిపిస్తాలేవా అని ప్రశ్నించారు. ఎక్కడో ఉండి కేసులు వేస్తే నష్టపోయేది ప్రజలేనని, అభివృద్ధిని ఆపేందుకు కేసులు వేస్తున్నారని మండిపడ్డారు.మర్రి చెట్లు ముఖ్యం కాదని, ప్రజల ప్రాణాలే ముఖ్యమని తెలిపారు. హైవే మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటాన్నారు. నేనే తెచ్చిన హైవేను నా హయంలోనే పూర్తి చేస్తానని తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం....
ఆలూరు గేట్ వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కుటుంబాల పెద్ద దిక్కు, యువకుడు చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబానికి తీరని లోటాన్నారు. ప్రభుత్వం రూ.5లక్షల ఇస్తుందని, కలెక్టర్ ద్వారా ఎక్స్‌గ్రేషియా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్, బీఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు సామ మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, నాయకులు వైభవ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పదేళ్ల నిరీక్షణ ఫలించింది

- చౌలపల్లి గ్రామానికి 24 గంటల విద్యుత్తు సరఫరా
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామస్తుల కృతజ్ఞతలు



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 4) : మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య తీరిందని గ్రామ మాజీ సర్పంచ్ గూడ వీరేశం అన్నారు. వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాల నుండి గ్రామానికి విద్యుత్తు సరఫరా లో తరచుగా అంతరాయం ఏర్పడి రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి 24 గంటల విద్యుత్తును అందే విధంగా చర్యలు తీసుకున్నారు. పది సంవత్సరాల పాటు విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పాడుతుండడంతో పంటలు సరిగా పండకపోవడంతో పాటు గ్రామంలో విద్యుత్తు పరికరాలు కాలిపోతుండేవని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి నిరీక్షణ ఫలించడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామస్తులు మరియు మాజీ గ్రామ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ హెహెచ్ పిఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా రామ్ చరణ్



జిల్లేడ్ చౌదరిగూడెం, నవంబరు 04 (మేజర్ న్యూస్): లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లేడ్ చౌదరిగూడెం మండల కమిటీ నూతన అధ్యక్షులు గా సబావత్ రామ్ చరణ్ ఎన్నికయ్యారు. బుధవారం నాడు షాద్ నగర్ నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన లంబాడ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబాల్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలకు నూతన కమిటీలను ప్రకటించ్చినట్లు వారు తెలిపారు.జిల్లెడు చౌదరిగూడ మండల కమిటీ అధ్యక్షులుగా సభావాత్ రామ్ చరణ్ నాయక్, మండల ప్రధాన కార్య దర్శిగా ఆకాష్ నాయక్, ఉపాధ్యక్షులుగా, మూడవత్ రవీందర్ నాయక్, పాత్లావత్ రమేష్ నాయక్, పాత్లావత్ సురేష్ నాయక్, సహాయ కార్యదర్శులుగా లావుడ్యా రాజు నాయక్, పాత్లావత్ చందు నాయక్, పాత్లావత్ వినోద్ నాయక్, సభవత్ రాజు నాయక్, కోశాధికారి గా లావుడ్యా మాన్య నాయక్, కార్యవర్గ సభ్యులుగా నేనావత్ హనుమంతు నాయక్, మూడవత్ పాండు నాయక్, మూడ వత్ సేవ్య నాయక్, మూడవత్ గోపాల్ నాయక్, విస్లావత్ రాందాస్ నాయక్, పాత్లావత్ పాండు నాయక్, కెతావత్ రెడ్డి నాయక్, రవి నాయక్, ప్రకాష్ నాయక్, పాలిత్య ప్రకాష్ నాయక్, సభావాత్ గోవింద్ నాయక్, జరు పుల రవి నాయక్, సలహాదారులు గా నేనావత్ గోపాల్ నాయక్, సభావత్ విట్టల్ నాయక్, పాల్త్య చందు నాయక్, జరుపుల రమేష్ నాయక్, పాత్లావత్ మో హన్ నాయక్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో నియో జకవర్గం లోని అన్ని తాండల నుండి అధిక సంఖ్యలోగిరిజననాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 04) : మండల కేంద్రంలో బుధవారం అక్షర స్కూల్‌లో సంగీత దర్శకుడు, గాయకులు శ్రీ ఘంటసాల జయంతిని ఘంటసాల అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గాయకుడు, నాయకుడు, మాజీ సర్పంచి మోహన్ రెడ్డి నేతృత్వంలో అదే విధంగా ఘంటసాలతో పాటు ఆయన అభిమని రాంపూర్ మాజీ సర్పంచి దామోదర్ రెడ్డి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అదేవిధంగా ఘంటసాల పాటలు, ఆలపించి అయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ విష్ణువర్ధన్, పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, గాయకులు చెన్నయ్య, చెన్నకేశవులు,యాదగిరి, తిరుపతి, జర్నలిస్ట్ వెంకట్ రెడ్డి, తిరుపతి, శేఖర్, బాలరాజు అభిమాన సంఘం నాయకులు వెంకటాచారి, నూకం శేఖర్, రాజు, వెంకటయ్య, గోవర్ధన్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే డాటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

- విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లను వేగవంతం చేయాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్): కులగణన సర్వే డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. తప్పులు దొర్లకుండా వివరాలను నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు కొడంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల్లోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 27వేలకు పైగా విద్యార్థులకు



ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంబడి కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎంపీడీవో ఉషశ్రీ, అధికారులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీగా సంతోష్ గౌడ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సంతోష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు అహర్నిశలు అండగా ఉన్న రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు, తమ కోసం ఎన్నికల్లో శ్రమించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, బంధుమిత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు తనకు తోడుగా నిలిచిన వికారాబాద్ మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.

# పట్నం దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి మహాపడిపూజ

### పూజకు హాజరైన పట్నం కుటుంబ సభ్యులు



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా మాదిరిగా ఈసారి కూడా పట్నం మహేందర్ రెడ్డి తనయుడైన పట్నం రినిష్ రెడ్డి ఆధ్వర్యంలో మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అయ్యప్ప స్వాముల పూజ కార్యక్రమాలు,ఇతర కార్యక్రమాలతో అయ్యప్ప నగర్ అంతా మారుమ్రోగిపోయింది. ఈ పూజకు తాండూరు పట్టణం లోని అయ్యప్ప స్వాముల తోపాటు నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు. స్వాములతో కలిసి పట్నం మహేందర్ రెడ్డి తన సతీమణి ఐన మాజీ జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి,తనయుడు రినిష్ రెడ్డి,కుమార్తె మనీషా రెడ్డి లు కలిసి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీసీబీ వైస్-ఛైర్మెన్ రవిగౌడ్, నేతలు: కరణం పురుషోత్తం రావు,సిద్రాల శ్రీనివాస్, నారాయణ గౌడ్,రఘు, తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గానికి చెందిన తాండూరు,పెద్దేముల్,బషీరాబాద్,యాలాల మండలాలకు చెందిన నేతలతోపాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



పూజలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.

# కులగణన డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



బొంరాస్‌పేట్‌లో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

బొంరాస్‌పేట్, డిసెంబరు 4 (మేజర్‌న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బొంరాస్‌పేట్ ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేశారని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఎంపీడీవో ఎంకన్నగౌడ్, ఎంపీవో మహేశ్, అధికారులు ఉన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు

మొదటిపేజీ తరువాయి...

మండల/మున్సిపాలిటీ స్థాయి పోటీలు డిసెంబర్ 10 నుంచి 12 వరకు జరుగుతాయి. గ్రామస్థాయి క్రీడలే ఇందులో కొనసాగుతాయి. విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారు. జిల్లా స్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు జరుగుతాయి. ఇందులో అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, బాక్సింగ్, కుస్తీ, ఖో ఖో, చెస్, బిల్లియార్డ్స్ తదితర 20 క్రీడలు నిర్వహించబడతాయి. రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి. టీమ్ గేమ్స్ విజేతలకు మొదటి స్థానానికి రూ.లు1,00,000, రెండవ స్థానానికి రూ.లు75,000, మూడవ స్థానానికి రూ.లు 50,000 బహుమతులు ఉంటాయి. వ్యక్తిగత క్రీడల్లో విజేతలకు మొదటి స్థానానికి రూ.లు20,000, రెండవ స్థానానికి రూ.లు15,000, మూడవ స్థానానికి రూ.లు10,000 బహుమతులు అందజేస్తారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని గోపాల్ రావు సూచించారు. నమోదు కోసం www.cmcup 2024.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. పత్రాలలో వయసు ధృవీకరణ పత్రం లేదా 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం. ఈ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇవిఎం ల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. బుధవారము స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఇవిఏంల స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బందికి ఆదేశించారు. రిజిస్టర్‌లను తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. కలెక్టర్ గారితో పాటు అదనపు కలెక్టర్ లింగానాయక్, ఆర్‌డిఓ వాసు చంద్ర, తహసిల్దారు లక్ష్మి నారాయణ, ఎన్నికల విబాగం నేహామత్ అలీ, ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం : చైర్మన్ చంద్రా రెడ్డి

### శ్రీ గణేశ్ నగర్ రోడ్డుకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ చంద్రా రెడ్డి

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోని శ్రీ గణేశ నగర్ కాలనీలో బుధవారం మున్సిపల్ సాధారణ నిధుల రూ.9.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, “కాలనీ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీ వాసుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బుధవరం తిరువెంగళ లక్ష్మి వేణుగోపాల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృధా...

మొదటిపేజీ తరువాయి...

పచ్చగా కళకళలాడాల్సిన మొక్కలు నర్సరీలో జీవం కోల్పోయి ఎండు ముఖం పడుతున్నాయి.హరితహారం కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో మండలానికి లక్షల రూపాయలు వేచిస్తుంది. కానీ చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి తండాలో ఉన్న నర్సరీని ఏమాత్రం లెక్క చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం పై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మొక్కలు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

▶▶ రెండున్నర ఏళ్లైన ప్రారంభించకపోవడం అవమానకరం ▶▶ చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి ▶▶ బాధిత కుటుంబాలకు రూ.50వేల చొప్పున ఆర్థిక సాయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50వేల చొప్పున అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల పిల్లల చదువులకు ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా వచ్చేలా చూస్తామన్నారు. హైదరాబాద్–బీజాపూర్ రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడం అవమానకరంగా ఉందని, రెండున్నర ఏళ్లు క్రితం మంజూరైన రోడ్డు ఇప్పటి వరకు వేయించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఎన్‌జీటీలో కేసులు ఉన్నాయని, కేసులు వేసిన వారితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల బాధలు కనిపించడం లేదా అని మండిపడ్డారు. 92శాతం భూసేకరణ పూర్తయ్యిందని, కేసులున్న పనులు ప్రారంభించాలని గత నెల 27న అర్డర్ వచ్చిందని తెలిపారు. కోర్టులో కేసులున్నందున్న రోడ్డు పనులు ఆలస్యం జరిగిందని, ఏడాదిలో పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆయన వెంట చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, నర్సింలు, నడిమొళ్ల శంకర్, కృష్ణారెడ్డి, పీసరి సురేందర్‌రెడ్డి, షాబాద్ దర్శన్, జనార్దన్ తదితరులు ఉన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బీఎస్పీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి

## – నూతన కమిటీ అధ్యక్షులు ఎం.యాదన్న

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ పని చేస్తుందని నూతన కమిటీ అధ్యక్షుడు మల్లగల్ల యాదన్న అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీని రాజేంద్రనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బుడత దశరథ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ఉపాధ్యక్షులు నిద్రవెల్లి చిట్టిబాబుచారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా దుడుకు పవన్ కుమార్, కోశాధికారిగా కావలి అభిషేక్‌ను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలను బీఎస్పీ పార్టీ తరపున తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్వరజన హితయ, సర్వజన సుఖయా అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్షీరామ్‌చే ప్రారంభించబడిన జన కల్యాణ్



దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. బీజేఎంసీలో బీఎస్పీ గట్టి పోటీని ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బుడద దశరథ, నియోజకవర్గ కోశాధికారి ఆదిరాల శ్రీనివాస్, బుడత, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమానికి తమ వంతు సహాయం

## భవిష్య స్కూల్ తరపున నిత్య అవసరాల సరుకులు పంపిణీ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):తల్లి తండ్రి లేని కొంతమంది చిన్నారులకు అనాధ ఆశ్రమాలే ఆశ్రయం కల్పిస్తున్నాయి. అలాంటి ఆశ్రమాలకు తమ వంతు సహాయంగా కొన్ని విద్య సంస్థలు అండగా నిలుస్తున్నాయి. వాటికి ఆదర్శంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య స్కూల్ యాజమాన్యం తమ వంతు సహాయంగా ఆ చిన్నారులకు నిత్య అవసరాల సరుకులు పంపిణీ చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య స్కూల్ కర్రస్పాండెంట్ రాఘవేందర్ విద్యార్థుల తల్లిదండ్రులచే మంగళవారం ఆరాధన బాలిక శిశు సంరక్షణ సంస్థకు తమ వంతు సహాయంగా నిత్య అవసరాల సరుకులు, పండ్లు, బట్టలు, దుప్పట్లు తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భవిష్య స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులచే అనాధ ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు నిత్య అవసరాల సరుకులు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. స్వచ్ఛంద సంస్థలే కాకుండా తమ వంతు సహాయంగా అనాధాశ్రమంలో ఉన్న చిన్నారులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవిష్య స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు

- అధ్యక్షుడిగా పోమల్ పల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుమగల్ల రమేష్ -నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నిర్ధవెల్లి గ్రామానికి చెందిన యండి.ఆమేర్ ఎన్నికయ్యారు



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబరు 4) : కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోమాల్ పల్లి గ్రామానికి చెందిన అనుమగళ్ల రమేష్ , ఎన్నికైనట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణకు గత జూలైలో కాంగ్రెస్ పార్టీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అనుమగళ్ల రమేష్, షాద్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నిర్ధవెల్లి గ్రామానికి చెందిన యండి.ఆమేర్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలను బుధ వారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. అందులో కేశంపేట మండల యుత్ కాంగ్రెస్ అధ్యకుడిగా అనుమగళ్ల రమేష్ బారీ మెజార్టీతో ఎన్నికైనట్లు ప్రకటిం చారు. రమేష్ ,యండి.ఆమేర్ కేశంపేట్ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా వేముల్ నర్వ గ్రామానికి చెందిన రాఘవేందర్. ఎన్నిక కావడంతో కాంగ్రెస్ నాయకులు అభినందించారు.



# యోగా జీవితంలో ఒక భాగం కావాలి : మాధవన్

★ అవేర్ భగవతిపురంలో యోగా విద్యావికాసం కేంద్రం ఏర్పాటు చేసిన మాధవన్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు4): ప్రతి ఒక్కరూ యోగాని జీవితంలో ఒక భాగం చేసుకోవాలని అవేర్ సంస్థ ఛైర్మన్ మాధవన్ అన్నారు. బుధవారం అవేర్ సంస్థ భగవతిపురంలో యోగ విద్యవికాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాధవన్ మాట్లాడుతూ... నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక అభివృద్ధి మానసిక వికాసం పొందవచ్చునని అన్నారు.యోగాతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు వ్యాధులు నయం అవుతాయని తెలిపారు.యోగా అంటే వ్యాయమం కాదు యోగా ఒక ఆరోగ్య నిర్వాహణ అని అన్నారు. యోగాతో ఊబకాయను అతి త్వరగా తగ్గించవచ్చునని, ఈ రోజుల్లో మన సమాజంలో అరువై శాతం జనాభా ఊబకాయతో బాధపడుతున్నారని యోగాతో సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.నత్య జీవితంలో మెదడు తీక్షణంగా పనిచేయుట వలన ఆత్మస్థైర్యం కోల్పువుట మానసిక రుగ్మత,జ్ఞాపకశక్తి తగ్గుదల నిరుత్సాహం,నిస్పృహ, నిద్రలే మి మొదలగు రోగములతో మన సమాజములో ప్రత్యేకముగా ఇబ్బందిపడుతున్నారని యోగా ద్వారా వీటి అన్నింటికి నివారణ కల్పించవచ్చని అన్నారు. అవేర్ భగవ తిపురం ప్రాంగణంలో మాధవన్ జీ ఎ యోగా విద్యా వికాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.యోగా అభ్యాసములే కాకుండా పిరమిడ్ థెరపీ, కలర్‌థెరపీ, సౌండ్ థెరపీ,మ్యూజిక్ థెరపీ, అరోమాథెరపీ మొదలగు యోగా ద్వారా అతి త్వరలో సంపూర్ణ ఆరోగ్యము మానసిక ప్రశాంతత లభిస్తుదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజవర్ధన్‌రెడ్డి, జయేష్ కుమార్ మహేంద్ర,డాక్టర్ జాఫర్, గణేష్, తరుణ్, మెహన్ బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో మోడల్ స్కూల్

▶▶ విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

▶▶ సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన చేతులమీదుగా బహుమతి ప్రధానం



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నేదునూరు మోడల్ స్కూల్, కళాశాల తరగతి విద్యార్థిని చీమల వైష్ణవి ప్రథమ బహుమతిని గెలుచుకున్నది. ఈ మేరకు మండల స్థాయి, జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానం నిలిచిన వైష్ణవి. 33 జిల్లాలకు చెందిన 91 మంది విద్యార్థులతో పోటీపడి రంగారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపింది. రెన్యువల్ ఎనర్జీ రిసోర్స్ అన్న అంశంపై రాష్ట్రస్థాయి పోటీని గవర్నమెంట్ మోడల్ స్కూల్ నాంపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేతిక విద్యా కమిషనర్ దేవసేన పాల్గొని, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినికి బహుమతి అందజేశారు. రంగారెడ్డి జిల్లాను, నేదునూరు మోడల్ స్కూల్, కళాశాలను ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను ఎంఈఓ నర్సింహ, పాఠశాల ప్రిన్సిపల్ విష్ణు ప్రియ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# నాగిల్లలో తాడిపై నుండి కిందపడి గీతాకార్మికుడికి గాయాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన పాలకూర్ల వెంకటయ్యగౌడ్ అనే గీతాకార్మికుడు బుధవారం కల్లుగీతకు వెళ్ళి ప్రమాదవశాత్తు మోకు జారీ కిందపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబీకులకు తెలుపడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మాల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వెంకటయ్యగౌడ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించినట్లు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్ తెలిపారు. కాగా గీతాకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షా కిట్లను మండలంలోని అర్హులైన గీతాకార్మికులందరికి మంజూరుచేయాలని ఎక్సైజ్‌శాఖ అధికారులకు సంబంధించిన ధృవపత్రాలు, లైసెన్స్‌ల ప్రతులు అందజేసినప్పటికి నేటికి ఎలాంటి స్పందన లేదన్నారు. కాటమయ్య రక్షా కిట్లు ఉండివుంటే బుధవారం నాగిల్లకు చెందిన పాలకూర్ల వెంకటయ్యగౌడ్ గాయాలకు గురయ్యేవాడు కాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మండలంలోని అన్ని గ్రామాల గీతాకార్మికులకు వెంటనే కాటమయ్య రక్షా కిట్లు మంజూరుచేయాలని నర్సింహ్మగౌడ్ కోరారు.

## లాగచర్ల రైతుల బెయిల్ పిటీషన్లను దాఖలు చేసిన బిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః వికారాబాద్ జిల్లా న్యాయ స్థానంలో గతనెల 14న దాఖలు చేసిన లాగచర్ల రైతుల బెయిల్ పిటిషన్లను మంగళ వారం జిల్లా న్యాయమూర్తి కేసు విచారణ తమ పరిధిలోకి రాదని ప్రభుత్వ ఆస్తుల ద్వాంస కేసుల ప్రత్యేక న్యాయస్తానం నాంపల్లి క్రిమినల్ కోర్ట్సులో దాఖలు చేయాలనీ సుచిస్తు బెయిల్ పిటిషన్లను తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ విషయమై బుధవారం లాగచర్ల రైతుల బెయిల్ పిటిషన్లను జిల్లా న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు నాంపల్లి క్రిమనల్ కోర్టులోని ప్రభుత్వ ఆస్తుల ద్వాంసం కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో తిరిగి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ న్యాయ వాదులు శుభప్రద్ పటేల్, రాంచందర్ రావు,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళా యాత్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ప్రతినిధి మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం "ప్రజాపాలన కళాయాత్ర" నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బాలానగర్ మండలం జింకలవాడ, ఫతేనగర్, బేగంపేట్ జిహెచ్ఎంసీ పరిసర ప్రాంతాలు, అలాగే ఘట్కేసర్ మండలం నారపల్లి, చౌదరి గూడ, పోచారం మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం నిర్వహించారు. కళాకారులు పాటల రూపంలో ప్రజలకు రైతు బంధు, దళిత బంధు, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల విజయాలను వివరించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంచేలా, ఆచరణలో ఉన్న పథకాల ప్రయోజనాలను అందరికీ చేరేలా రూపొందించబడింది. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ప్రతినిధులు మాట్లాడుతూ, కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో ఆవశ్యకమైన అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## గొట్టిముక్కల గ్రామ రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు అందజేత



కిట్‌లను అందజేస్తున్న ఎఓ జ్యోతిప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)ః గొట్టిముక్కల గ్రామం లో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు (ఐపిఎం)లను అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ... పురుగుమందులు వాడే విధానంలో పాటించవలసిన జాగ్రత్తల గురించి చాలా విషయాలు చెప్పి ఐపిఎం కిట్ ఉపయోగాలు వివరించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ రైతులకు పురుగు గుడ్లపై వేప నూనె పిచి కారి, రెక్కల పురుగు పై నిఘా పెట్టటానికి లింగాకర్షక బుట్టలు ట్రైకోగ్రామా గుడ్డు పరాన్న జీవిఉపయోగం గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ యమున మాట్లాడుతూ... వరిలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యప్ప, ఆదర్శ రైతులు లాల్లప్ప, శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ రైతు సోదరులు గారు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ బాధితులను సానుభూతితో చూడాలి

- మానసిక ప్రోత్సాహం అందించాలి
- రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. పి. ప్రసాద్
- హక్కుల మార్గాన్ని అనుసరించండిః మీ ఆరోగ్యం, మీ హక్కు
- హెచ్ఐవీ/ఎయిడ్స్ పై యువతకు దిశానిర్దేశం




యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న డా.ప్రసాద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధితులను సానుభూతితో చూడటం, వారికి మానసిక ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్. పి. ప్రసాద్ అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. పి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలలో తెలంగాణలో హెచ్ఐవీ ప్రబలత్వం 0.84% (2010) నుండి 0.44% (2024) కు తగ్గడం అనేది రాష్ట్రం సాధించిన ప్రధాన విజయం. ఇది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్య కార్యక్రమాలకు నిదర్శనం అని వివరించారు.ఈ సందర్భంగా, డాక్టర్. శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించడం మన అందరి బాధ్యత. సమాజంలోని యువత ఆవశ్యకమైన మార్పులకు మార్గదర్శకు లు. మానవత్వంతో కూడిన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తగిన పాత్ర పోషించాలి. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యం కలిగించి భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథాన్ని కల్పిస్తాయి అని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ




డిఎం హెచ్వోతో కలసి అవార్డులు ప్రధానం చేస్తున్న డా.ప్రసాద్

అధికారి, డాక్టర్. టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన వ్యాప్తి చేయడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేయడం, బాధితుల పట్ల సానుభూతితో నడచుకోవడం అత్యంత అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ ఈ సందేశం అందించగలగడం గర్వకారణం అని తెలిపారు. ఆయన నేతృత్వంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు, వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన పెంపొందిం చడానికి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమం ప్రారంభంలో దీపప్రజ్వలన జరిగింది. ఆ తరువాత నిర్వహించిన ర్యాలీలో వైద్య సిబ్బంది, ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. నినాదాలు, ప్లకార్డులు ఉపయోగించి ప్రజల్లో అవగాహన కల్పించారు. విద్యార్థుల కోసం నిర్వహించిన పోస్టర్ మేకింగ్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హెచ్ఐవీ నివారణలో యువత పాత్ర అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్జీఓల సేవలను గుర్తించి ప్రత్యేక అవార్డులు అందజేశారు. వాలంటీర్ల సేవలను ప్రశంసించి వారిని గౌరవించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. శోభారాణి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మల్కాజ్‌గిరి డివిజన్),డాక్టర్. సత్యవతి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, కీసర డివిజన్),డాక్టర్. గీతా ప్రసాద్ (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌యూహెచ్ఎమ్ - సీఈఏ),డాక్టర్. సరస్వతి (జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి),డాక్టర్. పద్మావతి (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, టిడీ మినీ హబ్‌లు),డాక్టర్. కౌశిక్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్సీడీ),డాక్టర్. విజయ నిర్మల (వైద్య అధికారి),డాక్టర్. వెంకట్ నరేష్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌వీబీడీసీపీ) తదితరులు పాల్గొన్నారు.

## మృత్తిక సంరక్షణపై ప్రత్యేక ఆహ్వానం

- జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించు కుని మేడ్చల్ జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో మృత్తిక (నేల) సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు డిసెంబర్ 5న నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ తెలిపారు. ఈ కార్యక్రమాలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగుతాయని, మానవాళికి ఆహారం అందించే నేలని ఆరోగ్యంగా ఉంచడం ద్వారా భావితరాలకు మెరుగైన వ్యవసాయ ఉత్పత్తులు అందించగలమని తెలిపారు. రైతు వేదికలలో నిర్వహించబోయే ఈ కార్యక్రమాలకు రైతు సోదరులను, ప్రజా ప్రతినిధులను, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మట్టి నమూనాలు సేకరించే విధానం, నేల ఆరోగ్య సూచికను అర్థం చేసుకోవడం, తగిన పంటల సరళిని అవలంబించడం, యాసంగి పంటల సాగులో పాటించాల్సిన మెలకువల గురించి వివరణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రాల శాస్త్రవేత్తలు పాల్గొంటారు. రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని మృత్తిక సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ పిలుపునిచ్చారు.

## జిల్లా స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ చేయూత



వారెంటీ కార్డ్స్‌ను అందజేస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)ః వికారాబాద్, తాండూర్ కోర్ట్‌లలో స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్నా నామాల అశోక్ తమ కోర్ట్ పరిధిలో పని చేస్తున్నా ఔట్ సోర్సింగ్, స్లిపర్, కుక్ ఇతరులకు తన మంచి మనస్సు చేసుకొని వారికీ మరింతగా ఉపాధి కల్పించాలని, వారు మరింతగా ఆర్థికంగా బాగుపడాలనే ఉద్దేశ్యంతో వారికీ ఒక్కొక్కరికి ఒక ఒక కుట్టు మిషన్ ను అందించి చేయూత అందించారు. ఈ కుట్టు మిషన్‌లకు సంబంధించిన వారెంటీ కార్డ్స్, ఇతర పత్రాలను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అందించారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా మేజిస్ట్రేట్‌ని జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

- ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)ః కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న రాష్ట్ర ప్రజలకు వరగబెట్టిందేమి లేదని ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప అన్నారు. పరిగి పట్టణంలోని ఎస్వి గార్డెన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, ఈ సమయంలో రైతులు,విద్యార్థులు,ఆడబిడ్డలు, వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, సీఎం ఎన్ని సభలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు రైతులు సంబరాలు చేసుకోవాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, బిజెపి, రాష్ట్ర కార్యవర్గ



సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప

సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు ,పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, బిజెపి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ , జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా , పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ ,బిజెపి సీనియర్ నాయకులు అంజయ్య, బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దే

## -ఐదు మండలాల్లో విజయోత్సవ కార్యక్రమాలు -ప్రజాపాలనా విజయోత్సవ కోఆర్డినేటర్ వినోద్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4): ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రజాపాలనా విజయోత్సవ కోఆర్డినేటర్ వినోద్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఐదు మండలాల్లో విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. రుణమాఫీ, ఉచిత బస్సు సౌకర్యం, 200యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 55వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు, బీఆర్ఎస్ ఇచ్చిన అప్పులకుప్పల నుంచి బయటపడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ చేసిన పనులను ప్రజలకు తెలిపేందుకు ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కంట్రోల్ పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, బల్వంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నడిమోళ్ల శంకర్, జనార్దన్, గిరిదర్‌రెడ్డి, షాబాద్ దర్శన్ తదితరులు ఉన్నారు.

# పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 4): మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం గ్రామంలో చిట్టే రమేష్ పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, పాండు, బాలరాజ్, కిరణ్ గౌడ్, నవీన్, మహేందర్, నరేష్, శ్యామ్, శివకుమార్, చింటూ,అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా గాదెమోని దళపతిగౌడ్

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తంగా 13మంది పోటీ
- సభ్యత్వమున్న యూత్‌కాంగ్రెస్ శ్రేణులచే 3210 ఓట్లు కైవసంతో అధ్యక్షులుగా ఎన్నికైన దళపతిగౌడ్
- మాడ్గుల మండలానికి నియోజకవర్గ అధ్యక్షపీఠం దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు
- దళపతిగౌడ్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న శుభాకాంక్షల వెల్లువ



దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిలో దళపతిగౌడ్ ( ఫైల్ ఫోటో)



సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు, దళపతిగౌడ్ (ఫైల్ )

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): నమ్మిన సిదాంతం కొరకు అనేక ఆటుపోట్లు, అవరోధాలను పక్కకు తోసి పట్టిన కాంగ్రెస్ జెండాను వదలకుండ మొక్కవోని దైర్యంతో ముందుకు సాగుతున్న మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా భారీ మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలోని 6 మండలాల పరిధిలో సభ్యత్వం కలిగిన యువజన కాంగ్రెస్ శ్రేణులచే ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా ఎన్నికోబడే ఈ పదవికి నియోజకవర్గ వ్యాప్తంగా 13మంది అభ్యర్థులు బరిలో నిలువగా ప్రత్యక్ష ఎన్నికల తొలిప్రయత్నంలోనే దళపతిగౌడ్ 1310 ఓట్లు సాధించి భారీ మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ అధిష్టాన పిలుపుకు కట్టుబడి అంకితభావంతో పనిచేసే దళపతిగౌడ్ సొంత మండలం మాడ్గులలోని వివిధ గ్రామాలలో ఆపదలో ఉన్న పేదలకు తోచినమేర ఆర్థికతోడ్పాటునందిస్తూ అండగా వుంటున్నారు. అదేవిధంగా స్థానికంగా గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి, యువతకు క్రీడాపోటీల నిర్వాహణ, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలను దళపతిగౌడ్ సొంత నిధులు వెచ్చించి నిర్వహిస్తుంటారు. కాగా అధ్యక్షపదవికి పోటీలో ఉన్నవారిలో ఎండి. షాబుద్దిన్ 1738 ఓట్లు , మూడావత్ అనిల్ నాయక్ 509 ఓట్లు, తాళ్ళ భార్గవి 261ఓట్లు, కొప్పు రాఘవేందర్ 107 ఓట్లు, మహ్మద్ ఇమ్రాన్ 31 ఓట్లు దక్కించుకొని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గెలుపొందారు. అదే విధంగా కాటిక నరేష్ ముదిరాజ్ 238 ఓట్లు, విస్లావత్ బల్దాస్‌నాయక్ 104ఓట్లు, ఆకుతోట నరేష్ 66ఓట్లు, తుమ్మలూరి పురుషోత్తం 64ఓట్లు, దారెడ్డి అభినవ్‌రెడ్డి 18 ఓట్లు సాధించి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. అదే విధంగా చెరో 4 ఓట్లు సాధించిన మరో ఇద్దరు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

**దళపతిగౌడ్ ఎన్నికపట్ల పార్టీ శ్రేణుల హర్షాతిరేకాలు**

యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులుగా గాదెమోని దళపతిగౌడ్ విజయం సాధించడం పట్ల కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళపతిగౌడ్‌కు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కలకొండ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య. ఇర్విన్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత గాదెమోని యాదయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు దళపతిగౌడ్‌కు ఫోన్‌ద్వారా ముందస్తు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన దళపతిగౌడ్‌కు వివిధ పార్టీల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

### ఓట్లు వేసి గెలిపించిన యూత్ కాంగ్రెస్ శ్రేణులందరికి కృతజ్ఞతలు

**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన దళపతిగౌడ్**



నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు. పార్టీ అధిష్టానం మార్గదర్శకాల మేరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులుగా ముందుండి శాయశక్తులా కృషిచేస్తాను. ప్రత్యక్ష ఎన్నిక ద్వారా నా విజయానికి వెనుకుండి సహకరించిన కాంగ్రెస్ పెద్దలందరికి కృతజ్ఞతలు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. సుమారు 11 నెలలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో సుధీర్,మహేష్, సాయి, అశోక్, లావణ్య, వరలక్ష్మి, సునీత తదితరుల పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. జనవరి 6వ తేదీ నుంచి ఇప్పటివరకు రూ.1లక్ష 60 వేల 42 రూపాయలగా హుండీ ఆదాయం వెల్లడయ్యిందని అధికారులు తెలిపారు.

# విజయోత్సవాలు కాదు వంచనోత్సవాలు

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులు టి యాధిష్



మహేశ్వరం,మేజర్ న్యూస్ (డిసెంబరు 4): 6 అబద్దాలు, 66 మోసాలతో కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ చేస్తుందని , విజయోత్సవాలు కాదని వంచ నోత్స వాలని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు టి యాధిష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాల గురించి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ.... ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేడు హామిల నెరవేర్చకుండానే రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేయడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ నాయకులు ప్రజల్లో సంబరాలు చేసుకోవడం మహిళలకు గృహలక్ష్మి కింద రూ.2500 ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఉచిత సిలిం డర్లనిచెప్పి ఇంతా వరకు గ్యాస్ సిలిండర్ డబ్బులు కూడా పడకపోవడం అలా గే ఉచిత విద్యుత్ ప్రతి ఇంటికి ఇవ్వలేకపోవడం, కళ్యాణ అక్ష్మి కింద తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే విజయోత్సవాలు జరుపుకోవడం సమంజసంకాదన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రె స్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 2 లక్షల నియామకాలు ఏమాయ్యాయి అని అన్నారు.

# బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బాట



పాఠశాలను సందర్శించిన టీఆర్ఎస్వి నాయకులు

తాండూరు మేజర్ న్యూస్(డిసెంబర్ 04)ః తాండూరు రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలను బీఆర్ఎస్వి నాయకులు పాఠశాలలను సందర్శించారు. మహిళల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శిలు గురుకుల జిల్లా ఇంచార్జిలు శేషిపాల్ జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆహారం సరిగ్గా లేక అనేకమంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకుతకు గురైన సంగతి తెలిసిందే విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకుని ప్రభుత్వంపై పోరాడడానికి సిద్ధమవుతున్నామని. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గురుకుల పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. టాయిలెట్లు సమస్య ఉందని విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని ఉడికి ఉడకని వంటలతో విద్యార్థులు సతమతమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు.

విద్యార్థులు అనారోగ్యానికి గురయితే అందుబాటులో ఉండాల్సిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని పాఠశాలను శుభ్రంగా ఉంచడంలో సిబ్బంది విఫలమవుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫామ్‌లు విద్యార్థులకు అందించలేదని వారు వాపోయారని తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాలకు ఈ సమస్యలన్నిటిని రాష్ట్ర కమిటీకి నివేదిక సమర్పించి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ద్వారా అసెంబ్లీలో గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎండగడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, పట్టణ కౌన్సిలర్ శోభారాణి గారు, మహిళా అధ్యక్షులు శకుంతల గారు, సంజీవ్ రావు, సలీం, జోగుల ఎల్బినెజర్, సందీప్ రెడ్డి, రాజక నరసింహ, ఇంతియాజ్ పటేల్, వినోద్ కుమార్, అక్కెం, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః కుల్కచర్ల మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు కుల్కచర్ల గ్రామానికి చెందిన మాలె వినయ్ కుమార్ గౌడ్ (గంట స్వామి), ముఖేష్ గౌడ్ (కన్నెస్వామి) స్వగృహంలో గురుస్వాములు అంగడి ఈశ్వరయ్య, సుంకరి సతీష్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పట్లోల్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో అమ్మవారికి, అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి పదునెనిమిది మెట్ల పడిపూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామ నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అయ్యప్ప భజన పాటలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు మాలె నారాయణ గౌడ్, కృష్ణయ్య గౌడ్ లు అన్నప్రసాద వితరణ చేశారు. పడిపూజా కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు,డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి, పీరంపల్లి రాజు,అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు మాలె.రాములు గౌడ్, బండని అంజి, చందు, శివ కుమార్ గౌడ్, మోర. శ్రీనివాస్, గున్నె.గణేష్, గుడాలవెంకటయ్య శర్మ, మహిపాల్, సాయి కుమార్ గౌడ్, బాలయ్య గౌడ్, రామచంద్రయ్య, రాఘవేంద్ర చారి,గధ, గంట, కత్తి, కన్నె స్వాములు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి గోనె హనుమంత్ రెడ్డి




విద్యార్థులను అభినందిస్తున్న గోనె హనుమంత రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి తెలిపారు. బుధవారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.గత నెల పూణేలో జరిగిన నేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థి టి. సంతోష్ గౌడ్ రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించగా, 4వ తరగతి విద్యార్థి కే. దీపక్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విద్యార్థుల కఠిన ప్రయత్నాలకు నిదర్శనమని, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మెడల్స్, ప్రశంస పత్రాలు, మెమెంటోలను అందించి విద్యార్థులను అభినందించారు. ఆయన విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేలా పాఠశాలలు మరింత చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, కరాటే మాస్టర్ సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిర్వహణకు ఆర్థిక సహాయం



సీసీ కెమెరాల నిర్వహణకు రూ. 65 వేలు విరాళంగా అందజేస్తున్న హెచ్ బి ఎల్ సీనియర్ మేనేజర్ చిరంజీవి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ తో భద్రత మరింత పటిష్టం అవుతుందని డీఐ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం అలియాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో హెచ్‌బీఎల్ కంపెనీ పి అండ్ ఏ మేనేజర్ చిరంజీవి, శామీర్ పేట పోలీసులకు సీసీ కెమెరాల నిర్వహణ కోసం రూ.65 వేలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా డీఐ గంగాధర్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళు, కంపెనీలు, కాలనీలలో ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏర్పాటు చేసిన కెమెరాల నిర్వహణ కూడా సమర్థవంతంగా జరగాలి. సీసీ కెమెరాలు భద్రత పెంపుదలతో పాటు రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి కేసుల చేదనలో కీలకంగా సహాయపడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, ఎస్సై పరశురాం, మాజీ వార్డ్ సభ్యుడు గోపి, గ్రామస్తులు గాదె వెంకటేష్, సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ద్వారా భద్రతా వ్యవస్థను బలపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.విరాళాన్ని స్వీకరించిన పోలీస్ శాఖ, హెచ్‌బీఎల్ కంపెనీ మేనేజర్ చిరంజీవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీసీ కెమెరాలు భద్రత మరియు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి అని శామీర్ పేట పోలీసులు పేర్కొన్నారు.

# 2వ రోజు ధర్మ సమాజ్ పార్టీ నాయకుల నిరహార దీక్ష




దీక్ష నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)ః తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రకుల పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధన కోసం ధర్మ సమాజ్‌పార్టీ ఆద్వర్యంలో వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయం ముందు 2వ రోజు నిరహార దీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా బలహీన వర్గాల ప్రజలకు సమాధి కడుతుందన్నారు. ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వాలకు సమాధి కట్టే యుద్ధానికి సిద్ధం కావాలని రవీందర్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, జిల్లా కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్ వివిధ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా జంగయ్య ముదిరాజ్ ఎన్నిక



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః కుల్కచర్ల మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా జంగయ్య ముదిరాజు ఎన్నుకోబడ్డారు. మూడు నెలల క్రితం నిర్వహించిన ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ప్రజలు జంగయ్య ముదిరాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన విజయానికి కృషిచేసిన మండల స్థాయి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బండి పద్మ సేవలు మరువలేనివి భీమిడి జైపాల్ రెడ్డి



బండి పద్మకు నివాళులర్పిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః

బండి పద్మ (సివిల్ ఇంజనీర్) సేవలు మరువలేనివని తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. బండి పద్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం మున్సిపాలిటీ సిబ్బందికి వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బండి మోహిత్ కుమార్ యాదవ్, భర్త బండి అనిల్ కుమార్ యాదవ్ తూముకుంట మున్సిపాలిటీ సిబ్బందికి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా శామీర్ పేట మండలంలోని ప్రతి గ్రామానికి బండి పద్మ అందించిన సేవలు ప్రత్యేకమైనవి. ఆమె త్యాగం, సేవల పట్ల సమాజం ఎప్పటికీ కృతజ్ఞతలతో ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, మాజీ ఎంపీపీ బోల్లబోయిన చంద్రశేఖర్ యాదవ్, నాయకులు రాజ్ పుత్ భరత్ సింగ్, తూము కుంట రవీందర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బండి పద్మ అందించిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయి అని వారు పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డితో మండల నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః సీఎం రేవంత్ రెడ్డిని దౌల్తాబాద్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దౌల్తాబాద్ మండలానికి జూనియర్ కాలేజ్ బిల్డింగ్ మరియు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ 13 పోస్టులు మంజూర్ చేశారు. అలాగే మండలానికి అంబులెన్స్ గురించి ప్రస్తావించగా మంజూరీకి సుముఖత వ్యక్తం చేశారు. అదేవిదంగా మండలంలోనీ చల్లాపూర్‌టు పిసి తండా, మరియు, చల్లాపూర్ టు సుంకరి నగర్ మీదుగా,లక్క పల్లి వరకు, బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, సీనియర్ నాయకులు వీరన్న, చల్లాపూర్ పార్టీ నాయకులు ఏ రమేష్ 6 టీవీ రిపోర్టర్ రాజప్ప మాజీ వర్డ్ మెంబర్సుంకరి శ్రీనివాస్ చెల్లాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్, కొస్గి రమేష్, కొలుముల పవన్ కుమార్ ,కే రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

- జ్ఞానేశ్వర్ చారీ గురుస్వామి 18వ మెట్టు మహాపూడి పూజలో నాయకులు, స్వాములు



అయ్యప్పస్వామి పూజలో జ్ఞానేశ్వర్ స్వామి

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): మండల కేంద్రం టంకరి రామ్ రెడ్డిపంక్షన్ హాల్లో అయ్యప్పస్వామి మహాపడిపూజ అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. బుధవారం కాసోజు జ్ఞానేశ్వర్ చారి గురుస్వామి 18వమెట్టు అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం అంగరంగవైభవంగా కన్నుల పండవగా నిర్వహించారు. ఉదయం వేద బ్రాహ్మణుల ద్వారాగణపతిహోమంతో ప్రారంభమై, వాయిద్యాల మధ్యనఅయ్యప్పస్వామి పల్లకి సేవను శోభయమానంగా నిర్వహించారు.చంద్రమోహన్ నాయర్ గురుస్వామి, కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలోఅయ్యప్ప అభిషేక కార్యక్రమం నిర్వహించారు. జయ ప్రకాష్ కొల్లాపూర్ భక్త బృందం ఆలపించిన దేవతామూర్తుల భక్తి పాటలతో పాటుఅయ్యప్ప గీతాలతోఅలరించాయి. కందుకూరు, మహేశ్వరం, పలు మండలాలు, నగరం నుండి అయ్యప్పస్వాములు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ప్రాంగణం అంత భక్తిపరవశమైంది. పూజలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసిలు బొక్కజంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, నాయకులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తూరు సన్నిధానం స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న నాయకులకు సన్మానం

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 04) :రైతు పక్షపాతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలో సుమారు 250 ఎకరాలలో 200o0 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ (పండ్లు..కూరగాయలు... డైరీ ఉత్పత్తులు) ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, రైతులు వర్తకులు పెద్ద ఎత్తున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కొహెడ ప్రాంతంలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు రైతులు వర్తకులు ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని అన్నారు.గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలాయపన చేసి రైతులను, వర్తకులను మోసం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామని అన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. రైతులకు న్యాయం చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వందే అన్నారు. బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టి ఒక సంవత్సరం పూర్తి అయ్యిందని, కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడన్నారు.కేటీఆర్, హరీష్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు.వీరి అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు బండి మధుసూదన్ రావు, జైపాల్ రెడ్డి, అంజయ్య, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

- తోటకూర వజ్రేష్ యాదవ్
- తుర్కపల్లి గ్రామంలో ఆరు పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః గ్రామీణ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి గ్రామంలో ఆరు పడకల ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. టి.రఘు నాథ స్వామి, మాజీ సర్పంచ్ జీడిపల్లి కవిత వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్లుగా వైద్య, విద్య రంగాలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, మల్లారెడ్డి వైద్య రంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని పేదలపై దోపిడి చేశారని ఆరోపించారు. తుర్కపల్లి గ్రామంలో ఆసుపత్రి ఏర్పాటు కోసం జీడిపల్లి కవిత వేణుగోపాల్ రెడ్డి తన సొంత గ్రామం కోసం కృషి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు శ్రమించారని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, పీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఉద్దమర్రి నరసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు కంఠం కృష్ణారెడ్డి, దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తూము కుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు గడ్డం రమేష్, వంగ వెంకటరమణారెడ్డి, ఇన్‌ఛార్జ్ డాక్టర్. శ్రీకాంత్, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

## నీటి కాల్వ బురదలో ఇరుక్కున్న ఎడ్లు

- అవస్థలు పడిన మూగజీవులు
- జేసీబీ సహాయంతో బయటికి తీసిన గ్రామస్తులు



బురదలో ఇరుకున్న ఎడ్లు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః నీటి కాల్వ బురదలో రెండు ఎడ్లు ఇరుక్కుపోయాయి. సుమారు నాలుగు గంటల పాటు ఎడ్లు అవస్థలు పడ్డాయి. ఈ సంఘటన తాండూరు మండలం చంద్రవంచ గ్రామ శివారులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రవంచ గ్రామానికి చెందిన రైతు బొడ్డు సమ్మప్ప రోజు మాదిరిగా బుధవారం తన రెండు ఎడ్లతో సొంత పొలానికి వెళ్లాడు.అక్కడి నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్నారు. అయితే సర్వేనెంబర్-13 శివారులో గల ఓ పొలం చుట్టూ వర్షం నీరు పొలాల్లో చేరకుండా చుట్టూ నీరు పారేందుకు కాల్వను తవ్వారు. అట్టి కాల్వ బురదమయంగా ఉండటంతో ఆ మార్గం గుండా వస్తున్న రెండు ఎడ్లు బూరదలో కురుకుపోయాయి. రెండు ఎడ్లను బయటికి లాగేందుకు రైతు సమ్మప్ప అష్టకష్టాలు పడ్డాడు. ఒక్కడే కావడంతో గ్రామస్తులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు కూడా ఎడ్లను బురదలో నుంచి బయటికి తీ సేందుకు ప్రయత్నించారు,అయినప్పటికీ రాలేదు. దీంతో ఎడ్లు కొన్ని గంటలపాటు అవస్థలు పడ్డాయి. చేసేది లేక జేసీబీ సహాయంతో బయటికి తీశారు.

## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యేకి స్థానం కల్పించాలని యాదగిరి గుట్టవరకు పాదయాత్ర



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 04) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానం కల్పించాలని సామాజిక కార్యకర్త, తెలంగాణ బట్రాజు యోజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి నరసింహా రాజు అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం కూరపాటి నరసింహారాజు, సరికొండ రుషికేశ్వర్ రాజు లు క్యాంప్ కార్యాలయం నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వరకు పాదయాత్రగా బయలుదేరారు.





# బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు

● పేదలకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేసిన సంస్థ అధ్యక్షులు జీ.జే విజయ రాజు



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంస్థ చైర్మన్ జీ.జే విజయరాజు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)ః బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జీ.జే విజయరాజు అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో ది మోటో ఆఫ్ రెడ్ హౌస్ ఫౌండేషన్,బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జి.జే విజయ రాజు మాట్లాడుతూ.... బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 15 ఏళ్లుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు కుట్టు మిషన్లు, అల్లికలు నేర్పించడం జరుగుతుందన్నారు.పేద వారు చలి కాలంలో ఇబ్బందులు పడరాదని దుపట్ల పంపిణీ చేశామన్నారు.మహిళలు ఆర్థికంగా రాణించాలనే ఉద్దేశ్యంతో మహిళలు కుట్టు మిషన్ ,మగ్గం అల్లికలు నేర్పిస్తామని చెప్పారు.వికారాబాద్ జిల్లాలో మొదటి స్వచ్ఛంద సంస్థగా బ్రేడ్ ఉందన్నారు.కుటుంబాలకు మహిళలు భారం కారాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్ కో ఆర్డినేటర్ సత్తయ్య,ఫాస్టర్ హేమలత,మహిళలు తదితరులు ఉన్నారు.

# విద్యా ప్రమాణాలను పెంచాలి

తారశాలల సందర్శిన విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన డీఈవో రేణుక దేవి



పూడుర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః
విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాఅధికారి రేణుకాదేవి అన్నారు బుధవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమన్గుర్తి కంకల్ గ్రామాలలో జాతీయ విద్య సాధన సర్వేలో భాగంగా మండల విద్యాధికారి సాయి రెడ్డితో కలిసి పాఠశాలలను సందర్శించి విద్యార్థులలో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
విద్యార్థుల అభ్యాసన సాధనాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మొదటి గ్రేడ్ వచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు విద్యార్థులు సమయం వృధా చేయకుండా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు అనంతరం శిక్షణ ఫౌండేషన్ వారు అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సభ్యులు న్యాస్ పరిశీలకులుగా మధుసూదన్ రెడ్డి, అకడమిక్ మానిటరింగ్ అధికారి రామ్ మస్తా కాంప్లెక్స్ జిహెచ్ఎం పుష్ప,చంద్రశేఖర్, సి ఆర్ పిలు జంగయ్య, గాలయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఈశ్వరరావు,శ్రీను, సతీష్, నాయుడు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ బస్తీ దవాఖానను సందర్శించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వైద్య సేవలు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 04) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని బస్తీ దవాఖానాను బుధవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సందర్శించి వైద్య సేవల గురించి ఔట్ పేషంట్లతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైన సమస్యలు ఉంటే ఎక్కడికక్కడ అందుబాటులో ఉన్న బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా రోగులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయ వేళలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, వైద్య సిబ్బంది, గర్భిణి స్త్రీలు, రోగులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్



కొడంగల్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్) : తెలంగాణ యూత్ కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్ గెలుపొందారు. అధ్యక్షుడి బరిలో నవీన్‌కుమార్, బీ.కృష్ణంరాజు, శివారెడ్డి, రెడ్డి శ్రీనివాస్‌లు పోటీ పడ్డారు. ఈ ఎన్నికలో మొత్తం 2,223 ఓట్లు పోల్ కాగా రెడ్డి శ్రీనివాస్‌కు 1,942 ఓట్లు రావడంతో నియోజకవర్గ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు బుధవారం ఎన్నికల కమిటీ ప్రకటించింది. గతంలో నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగిన రెడ్డి శ్రీనివాస్ తిరిగి రెండో సారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో తన ఎన్నికకు సహకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్ తదితరులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ ఈనాడు విలేకరి వెంకటయ్య ఇటీవలే గుండె పోటుతో చనిపోయారు. ఆయన రెండో కుమార్తె వివాహం నిమిత్తం బుధవారం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్, ఎంఈవో రాంరెడ్డి, టీవీవీ నాయకులు రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాకారం చంద్రశేఖర్, అనిల్‌కుమార్, గౌరారం గోపాల్, బాకారం మల్లయ్య, ప్రియ, రవి తమ వంతుగా రూ.22వేలు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అంజిలయ్య, నర్సిములు, అంజిలయ్య ఉపాధ్యాయులు శ్రీ ప్రియ, నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

● ప్రజాపాలన విజయోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః పర్యావరణ పరిరక్షణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు ఎంతో దోహద పడతాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు మండలం అంతారం అటవీ క్షేత్రం –లో ప్రజాపాలన విజయోత్సవ సమావేశంలో భాగంగా అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. మొక్కల వల్ల కాలుష్య నియంత్రణతోపాటు వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని, ప్రాణవాయువు అందిస్తుందన్నారు. అనంతరం అటవీ రేంజ్ అధికారులతో పార్కులో ఏర్పాటుకు త్వరలోనే ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పటోళ్ల బాల్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రె శ్రీనివాస్, రాందాస్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులతో సమావేశం




రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్): ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే తెలియజేయాలన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఓటరు జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ అనితా, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత

● పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా దోమ మండలపరిధిలో ని తిమ్మాయిపల్లి గ్రామంలోని నర్సరీలో ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు కార్యక్రమనికి డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి విద్యార్థులకు మొక్కల,అడవుల యొక్క ప్రాధాన్యతను వివరించి,పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

# మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ పుణ్య కార్యం

**– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి**





నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): నిష్ట నియమాలతో మాలధారణ చేపట్టే భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం పుణ్య కార్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డిలు అన్నారు. కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకొని అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన చంద్రపాల్‌రెడ్డి అభినంధణీయులని వారు పేర్కొన్నారు. నందిగామ మాజీ ఎంపిటిసి సభ్యులు చంద్రపాల్‌రెడ్డి తన కుమారుడు సాకేత్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయంలో మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగ నర్సింహులు, మాజీ ఎంపిటిసి దేపల్లికుమార్‌గౌడ్, నాయకులు, మాలధారణ భక్తులు జిల్లెల్ల బాల్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, సుక్యా నాయక్, జటావత్ లక్ష్మణ్ నాయక్, నర్సింహులు, కృష్ణ, అక్రమ్ ,రాములు ,కృష్ణ గౌడ్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికి గుర్తింపు లేదు

**–పార్టీ కార్యక్రమాలకు అందరికి సమాచారం ఇవ్వాలి**

**– మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4)ఃకాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడ్డవారికి పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ పాత కార్యకర్తలకు పార్టీ కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా చేస్తున్న సంబరాలకు కనీసం సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత ఎన్నికలల్లో పార్టీ కోసం ఆహార్నిశలు కృషి చేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. చేవెళ్లకు మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, ఇంచార్జీ పామెన భీంభరత్ వచ్చారని తెలిసి అభిమానంతో రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ పాత కార్యకర్తలను పార్టీలో చేరిన కొత్త కార్యకర్తలను సమానంగా చూడాలన్నారు. ఎమ్మెల్యే మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీ జెండాలు మోసిన పార్టీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్గారి కార్తీక్ రెడ్డి

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - రేవంత్ రెడ్డి నాయకత్వం పార్టీలో యువతకు మంచి అవకాశాలు**



చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 3)చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్గారి కార్తీక్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ విజయోత్సవ సభలు జరుపుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం కాంగ్రెస్ పార్టీలో యువతకు మంచి అవకాశాలు ఉంటాయన్నారు. చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నాకోసం కష్టపడ్డ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు రుణపడి ఉంటానని, పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడుతాని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో యువకులను చైతన్యవంతులను చేసి రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కుల దురంకార హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**



యాచారం, మేజర్ న్యూస్( డిసెంబర్ 4 ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని రాయపోల్ గ్రామ పరిధిలో సోమవారం సొంత తమ్ముడు,అక్క నాగమణి (మహిళా కానిస్టేబుల్ )కులం తక్కువ వాడిని ప్రేమించి పెళ్లి చేసుకుందని, అక్కను అతి కిరాతకంగా గొంతు కోసి హతమార్చిన తమ్ముడు పరమేశ్ ను, అతనికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం యాచారంలో అంజయ్య విలేకరులతో మాట్లాడుతూ... 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇలాంటి పరువు హత్యలు చోటు చేసుకోవడం సిగ్గుచేటని, ప్రపంచ దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగంలో ముందుకు నడుస్తుంటే, భారతదేశంలో కులం పేరుతో దూషించడం, అగ్రకులాల దూర అహంకారాలు, జాతి మత చిచ్చులు నేటికీ చెలరేగడం ప్రభుత్వాల చేతకాని తనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. గ్రామాలలో ఇప్పటికీ అంటరానితనం ఉందని, అవమానాలు జరుగుతున్నాయని, కులగజ్జి తో విషపుతేరులు పాకుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని, వాటికి సహకరించిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు.

# ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న ప్రజాప్రతినిధులు

**–సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4)ః అధికారుల మాటాలకు, ప్రజాప్రతినిధుల మాటలకు పొంతనలేకుండా ఉందని, ప్రజల ప్రాణాలతో ప్రజాప్రతినిధులు చలగాటం ఆడుతున్నారని సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ అన్నారు. చేవెళ్లలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై రెండు రోజుల వ్యవధిలో రోడ్డు ప్రమాదాలు జరిగి 6మంది ప్రాణాలు కోల్పోయారని, ఇంకా ఎంతమంది ప్రజల ప్రాణాలు కోల్పోవల్సి వస్తుందోనని ఆవేధన వ్యక్తం చేశారు. నిత్యం ఈరోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రమాదాలు కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారులు రోడ్డు పనులు 16వ తేది తర్వాత ప్రారంభమవుతాయని చెప్తుతుంటే ప్రజాప్రతినిధులు మాత్రం గత నెల 28నే ప్రారంభించినట్లు ప్రకటనలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు రాజకీయాలను పక్కన పెట్టి రోడ్డు పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడొద్దన్నారు. రోడ్డు పనులను తొందరలో ప్రారంభించకుంటే అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో సమతాసైనిక్ దళ్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ రాంచెంద్రయ్య, రంగారెడ్డి జిల్లా నాయకులు మాచన్‌పల్లి రామస్వామి, బీమయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల అనిల్ భావన వివాహా కానుకగా మహిళలకు చీరలు పంపిణీ





తలకొండపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 3): మండల పరిదిలోని పెద్దూర్‌తాండా, సంఘాయిపల్లి గ్రామంలో బుదవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. తన చిన్న కుమారుడు డాక్టర్ ఉప్పల అనిల్ భావన వివాహం సందర్భంగా వారి పెళ్ళి కానుకగా మండలంలోని మహిళలందరికీ ఉచితంగా 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో 20వేల చీరలు మండల వ్యాప్తంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, తమ కుటుంబంలో వివాహం సందర్భంగా మండలంలోని ప్రతి ఒక్క మహిళకు చీరలు అందజేస్తామని అందరు సద్వినియోపరుచుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 8వ తారీకు మండల కేంద్రం సమీపంలోని ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేయనున్న రిసెప్షన్‌కు మండలంలోని ప్రతి ఒక్కరు హాజరై మా అతిథ్యం స్వీకరించాలని వెంకటేష్ కోరారు. అనంతరం పెద్దూర్‌తాండా, సంఘాయిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి చీరలు అందజేసి రిసెప్షన్ కి రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ ఎంపిటీసీ యాదయ్య, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ దేవాలయ చైర్మెన్ శ్రీశైలంయాదవ్, మాజీ వార్డు సభ్యులు ఉదయ్ శంకర్, అనురాధా తిరుపతి, అంజనేయులు, పబ్బ సంపత్ కుమార్, పబ్బ పమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# తుక్కుగూడలో ఘనంగా ప్రజ పాలన విజయోత్సవాలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 4): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజపాలన విజయోత్సవాలలో భాగంగా 4వ రోజు బుధవారం తుక్కుగూడ పురపాలక సంఘం సర్దార్ నగర్ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమములో చైర్ పర్సన్ శ్రీమతి బరిగెల హేమలతరాజు గౌడ్, కమిషనర్ వాణి రెడ్డి ,కౌన్సిలర్లు రెడ్డిగళ్ళ సుమన్ , రాజమోని రాజు , మున్సిపల్ మేనేజర్ టి.పర్వతాలు, వార్డు ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు న్యాయమైన హక్కుల కోసం ధర్నా



కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాలో పాల్గొన్న ఆశాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు న్యాయమైన హక్కులను సాధించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద బుధవారం రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ, "గత మూడు సంవత్సరాలుగా ఆశా వర్కర్ల సర్వేలకు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడం అన్యాయం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 18,000 రూపాయల ఫిక్స్డ్ వేతనాన్ని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా అమలు చేయకపోవడం నిరాశ కలిగిస్తోంది" అని పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, నెలకు రూ. 10,000/- పెన్షన్, సామాజిక భద్రత కల్పిస్తూ కార్మిక చట్ట పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. "అశా వర్కర్లను మామూలు పనులకే పరిమితం చేయకుండా అనేక పనులు బలవంతంగా చేయిస్తున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు" అని అన్నారు.సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ. అశోక్ మాట్లాడుతూ, "అధికారులు ఆశా వర్కర్లపై వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుంది. పిఎస్‌సి కేంద్రాలలో వర్కర్లను కూర్చోబెట్టి సర్వేలు ఎలా చేయిస్తారు? అధికారులు సమర్థవంతంగా పనిచేయకపోవడమే అసలు సమస్య" అని ఆరోపించారు.ఈ ధర్నాలో జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ, "ఫిబ్రవరిలో నిరాహార దీక్షలు చేపట్టి సమస్యలను పరిష్కరించేవరకు పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షురాలు ఏ. హేమలత "అశా వర్కర్లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు.

**డిమాండ్లు:**

1. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ. 18,000/- చెల్లించాలి.

ఇఖిఎ, ఖఈ వంటి సంక్షేమ పథకాలు అందించాలి.

3. లెప్రసీ, ఖఖీఅ, హిబిఎన్సి, హైబీవైసీ ట్రైనింగ్ తదితర సర్వేలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి.

4. ఆశా వర్కర్లకు రూ. 10,000/- పెన్షన్ అందించాలని సామాజిక భద్రతా పథకాలను అమలు చేయాలి.

5. ఆశా వర్కర్లను కార్మిక చట్ట పరిధిలోకి తీసుకురావాలి.

6. ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ, అధికారుల వేధింపులను అరికట్టాలి. ఈ ధర్నాలో జిల్లా నాయకురాలు జయప్రద, రాధా, యాదమ్మ, వాసంతి, అనిత, కోమలత, సబియ, కవిత, శంకరమ్మ, సరిత, రాణి, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. "అశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని ఉద్యమకారులు డిమాండ్ చేశారు.



జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత

# కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిఎస్ ఆంజనేయులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజుతో పాటు నూతన కమిటీ నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ... తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రామ్మోహన్, మార్కెట్ కమిటీ మెంబర్ గా రామచందర్, నీల్య నాయక్, ఎల్లయ్య, రామచంద్రయ్య, హాజీ, రాజమణి, చిన్నయ్య, భరత్ రెడ్డి, తుక్య నాయక్, శ్రీనివాస్, శివరాజ్, బుగ్గమ్మ లను ప్రభుత్వం నియమించింది.

# అనాథ శవానికి అంత్యక్రియలు



కొడంగల్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్): అనాథ శవానికి అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానికులు మానవత్వంతో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా కొడంగల్ పట్టణంలో భిక్షాటనతో జీవనం సాగిస్తున్న కురుమ కొమురయ్య అనారోగ్యం బారిన పడి బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అమ్మనాన్న ఫౌండేషన్ ప్రవీణ్‌కుమార్, స్థానికులు కుమ్మరి వెంకటేశ్, వెంకటయ్య, రవీందర్‌నాయక్, శ్రీనివాస్, శివ, సుభాష్, ఓం ప్రకాశ్ తదితరులు అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రజల అభివృద్ధే నా లక్ష్యం: చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

## శుభ్రతే సమాజ అభ్యున్నతికి మార్గం: వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి




స్నేహ మహిళా సంఘాలకు చెక్‌లు అందజేస్తున్న చైర్ పర్సన్ ప్రణీత గౌడ్

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజాపాలన విజయోత్సవాలు" ఈనెల 1నుంచి 9 వరకు ఘనంగా జరుగుతున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ సిబ్బందికి మరియు స్నేహా సంఘాల మహిళలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్నేహా సంఘాల మహిళలకు రూ. 1,96,50,000/- విలువైన చెక్కులు జారీ చేయగా, మున్సిపల్ సిబ్బందికి శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి మరియు ప్రజాసౌకర్యాల పెంపుదలే నా ముఖ్యమైన లక్ష్యం. ప్రతి కార్యాచరణ ద్వారా ప్రజలకు మెరుగైన జీవనోపాధి అందించే దిశగా కృషి చేస్తాము" అని తెలిపారు.వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "శుభ్రతే సమాజ అభ్యున్నతికి మార్గం. పబ్లిక్ టాయిలెట్ల శుభ్రత మరియు నాసిన్ చెరువు శుభ్రం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎ. నాగమణి, కౌన్సిలర్లు మంగళపురి వెంకటేష్, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, స్నేహ మహిళా సంఘాల టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ ఇంచార్జ్ నరసింహ, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



కమిషనర్ నాగమణితో కలిసి చెరువులో
చెత్తను శుభ్రం చేస్తున్న వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి

# కార్మికుల సమస్యలపై కలెక్టర్, ఎస్పీకి లేఖ

**● సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శరణప్ప**

తాండూరు రూరల్ సూర్యా మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః సీసీఐ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కలెక్టర్, ఎస్పీకి లేఖ అందించడం జరిగిందని మండలంలోని సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శరణప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్, ఎస్పీ కలిసేందుకు కార్యాలయాలకు వెళితే వారిని కలవలేకపోయానని తెలిపారు. సమస్యల పై కరస్పో -ట్ ఎస్ఐని కలిసి సీసీఐ కార్మికుల సమస్యలు వివరించడం జరిగిందని తెలిపారు. సీసీఐ యాజమాన్యం కార్మికులను అణగ దొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. సీసీఐ యాజమాన్యం పరిపాలన వ్యవస్థను పట్టించుకోకుంటే నిరసనకు దిగుతామన్నారు.

# అనంతగిరి ఫారెస్టులో విద్యార్థులతో నేచర్ వాక్

**రకరకాల చెట్లపై విద్యార్థులకు అవగాహన**
**కల్పించిన అటవీశాఖ అధికారులు**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస (డిసెంబర్ 04)ః

వికారాబాద్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో 300 మంది వివిధ పాఠశాలల విద్యార్థులతో అటవీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం నుంచి అడవిలోకి విద్యార్థులతో నేచర్ వాక్ నిర్వహించారు. అడవిలో అధికారులు విద్యార్థులకు రకరకాల చెట్లను చూపిస్తూ వాటి వల్ల ఉండే ఉపయోగాలు, చెట్ల పెంపకం, చెట్లు లేకపోవడం వల్ల జరిగే నష్టాలు, అడవుల సంరక్షణ మరియు చెట్లు పెంచే విధానాలు క్షుణ్ణంగా వివరించారు. పెరుగుతన్న జనాభా దృష్ట్యా భారత దేశం లో అడవుల సంరక్షణపై విద్యార్థులు, యువత దృష్టి కేంద్రీకరించాలని జిల్లా అటవీశాఖ అధికారి అన్నారు. అలాగే విద్యార్థులతో అధికారులు ముఖాముఖి నిర్వహించి వాళ్ళు ఏం తెలుసుకున్నారు అని అడిగి తెలుసుకోవడం, దీనికి విద్యార్థులు ఎంతో చురుగ్గా సమాధానాలు ఇచ్చారు. జిల్లా అటవీ క్షేత్ర అధికారి మాట్లాడుతూ అనంతగిరి అడవుల యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ చెట్ల పెంపకానికి మరియు అడవుల సంరక్షణకు వివిధ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి శ్రీ జ్ఞానేశ్వర్, వికారాబాద్ అటవీ క్షేత్ర అధికారి శ్రీ కే శ్యామ్ కుమార్, ధారూర్ అటవీ క్షేత్ర అధికారి బి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులతో సంక్షేమ పథకాలపై అవగాహన



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సమాచార శాఖ అధికారిని చెన్నమ్మ ఆధ్వర్యంలో మండల పరిధిలో వికారాబాద్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆటపాటలతో నిరుపేద కుటుంబాలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ జీవనోపాధికి ఏ విధంగా ఉపయోగించుకోవాలో కళాకారులు ఆటా పాట ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి.వెంకటేష్, సలీం, గోపాల్, కళాబృందానికి చెందిన వెంకట్ రాములు, శ్రీనివాసులు, బిక్షపతి,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన వాగు

▶▶ వర్తించేనా హైడ్రా ! పాటు కాల్వ కబ్జాకు గురి – ఎండిపోయిన గుండ్లకుంట

▶▶ కుంటలు, చెరువుల సంరక్షణకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

▶▶ ప్రభుత్వ లక్ష్య సాఫల్యంలో సంబంధిత అధికారుల చర్యలు మాత్రం శూన్యం

▶▶ 20 ఎకరాల్లో ఉండాల్సిన డిపి వరల్డ్ 35 ఎకరాల నిర్మాణం ఎలా?

▶▶ పట్టించుకునే నాధుడే కరువయ్యాడంటున్న స్థానికులు – తాహసీల్దార్‌కు ఫిర్యాదు




కొత్తూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): కుంటలు చెరువుల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేసేందుకు ప్రత్యేక జీవో ద్వారా హైడ్రా చట్టాన్ని రూపొందించగా కొత్తూరు మున్సిపాలిటి పరిధిలో సంబంధితశాఖల అధికారుల ఉదాసీన మూలంగా ప్రభుత్వ భూములు, చెరువు కుంటలు కబ్జాకు గురవుతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రెవెన్యూ శివారులో అసైన్డ్ ల్యాండ్ సర్వే నెంబర్ 141 లో నుండి ప్రవహించే పాటుకాల్వను (డిపి వరల్డ్) యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ దుబాయ్ లో ఉన్న బహుళ జాతి లాజిస్టిక్ కంపెనీ ఇది. ఈ యొక్క కంపెనీకి సంబంధించిన బ్రాంచ్ నిర్మాణం పట్టా భూమి సర్వే నెంబర్లు 132,133,140,143,విస్తీర్ణం సుమారు 20 ఎకరాలు, ఉండవలసిన డిపి వరల్డ్ కంపెనీ అదనంగా ప్రభుత్వ అసైన్డ్ భూమి సర్వేనెంబర్ 141లో, సుమారు15 ఎకరాల, అసైన్డ్ భూమిని ఆక్రమించి. నిర్మాణం చేపట్టిన డిపి వరల్డ్ కంపెనీ. ఇట్టి నిర్మాణంతో నీరు లేక వెలవెలబోతున్న గుండ్లకుంట. కాశన్న కుంట నుండి గుండ్లకుంట, తద్వారా ఎల్లమ్మ కుంటలోకి, నీరు ప్రవహిస్తూ ఉండేది. డిపి వరల్డ్ కంపెనీ అదనంగా 15 ఎకరాల్లోకి చొరబడి నిర్మాణం చేపట్టిన క్రమంలో అందులో నుంచి ప్రవహించే నీటి పాటు కాలువ దారి మళ్లించడంతో ఎండిపోయిన గుండ్లకుంట వర్షాలు సమృద్ధిగా పడిన కూడా కుంటలు చెరువులు సమృద్ధిగా నిండడంతో పాటు కాల్వ కబ్జాకు గురవడంతో ఎండిపోయిన గుండ్లకుంట, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చెరువులు కుంటలను సంరక్షిస్తున్న తరుణంలో కాశన్న కుంట నుండి కుండ్లకుంట లోకి నీరు వచ్చేలా! కబ్జాకు గురైన సుమారు 15 ఎకరాల భూమిని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా చొరవ చూపించి డిపి వరల్డ్ కంపెనీ నుంచి ప్రభుత్వ అసైన్డ్ భూమికి విముక్తి కలిగిస్తారని కుండ్లకుంట కుంటలోకి నీరు వచ్చేలా? పాటు కాల్వ పునర్నిర్మాణం చేపడతారని! బుధవారం నాడు స్థానిక ఎమ్మార్వో రామ్ రెడ్డికి సంబంధిత కబ్జాపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు విజయ్ పాల్ రెడ్డి, పాశం కృష్ణ, ఎమ్మె సత్యనారాయణ, ఇందూరి శ్రీనివాస్, మహేష్ గౌడ్, చిలకమ్రి నరసింహ, నవీన్ చారి, గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్బందులను తొలగించండి మహాప్రభో పాశం కృష్ణ, రైతు – తిమ్మాపూర్



పాటుకాలను కబ్జా చేసి డిపి వరల్డ్ కంపెనీ నిర్మాణం చేపట్టడంతో వర్షపు నీరు మా పంట పొలాల్లోకి రావడంతో, తీవ్ర పంట నష్టం వాటిల్లుతున్నది. ఏ పంట వేసిన పొలాలలోకి అధిక నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. పాటు కాలువ కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలను ప్రభుత్వం వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టి పాటుకాలువను పునరుద్ధరిస్తే మా కష్టాల నుండి గట్టెక్కిన వాళ్ళం అవుతాం.

## యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతన పదవులు






యాచారం మేజర్ న్యూస్( డిసెంబర్ 4): కాంగ్రెస్ పార్టీ నూతన కమిటిలను బుధవారం ఎన్నుకుంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని కాంగ్రెస్ లో నిర్విరామంగా పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ పదవులు లభించాయి. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న మస్కు నరసింహ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న గులాం అక్బర్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మరో డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పొలమోని రామకృష్ణ, యాచారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పాశం జగన్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తమపై నమ్మకం ఉంచి పదవులు కట్టబెట్టినందుకు తమ శక్తి వంచన లేకుండా పార్టీకి పనిచేసి పేరు తీసుకొస్తామని తెలిపారు. మండల ప్రజలు నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : కాసు శ్రీనివాస్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 04) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అని తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు, శతాబ్దిటౌన్‌షిప్ చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన డి ఎలమందారెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఆసుపత్రి ఖర్చుల కోరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరకాస్తు చేసుకోగా 32వేల రూపాయలు మంజూర్‌కాగా బుదవారం రామకృష్ణాపురంలో ఎలమందారెడ్డికి కాసు శ్రీనివాస్‌రెడ్డి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అనారోగ్యం చెందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన కాంగ్రెస్ నాయకులు



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4): మండల పరిధిలో అనారోగ్యం పాలై ప్రభుత్వాన్ని సాయం అడిగిన పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సహాయ నిధి చెక్కులు అందజేశారు. నంది వనపర్తి కి చెందిన 8 మంది బాధిత పేదలకు నంది వనపర్తి కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. సామ బాలరాజుకు (రూ. 10500), జె పద్మకు (రూ. 52000),ఏం భార్గవి (రూ. 46000) ఎస్ బుజ్జి (రూ. 24000),వి సక్రి (రూ. 15000), సరిత ( రూ.10000), ఏం జగదీశ్వరి (రూ. 12000), జె పర్వతాలు (రూ.18000)కు చొప్పున చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నర్రె శ్రీశైలం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముచ్చర్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలుగమల్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జర్పుల దశరథ్‌నాయక్




– రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గిరిజనోద్ధరణకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపు

– మాజీ జడ్పిటిసిగా తాండాల అభివృద్ధికి, గిరిజనానికి అండగా నిలువడంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి

– లంబాడీల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తా : మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం షాద్‌నగర్‌లోని కేకే కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి లంబాడి హక్కుల పోరాట సమితి సమావేశంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మాజీ కమీషనర్, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్‌నాయక్ చేతులమీదుగా దశరథ్‌నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధృవీకరణ పత్రం అందుకున్నట్లు తెలిపారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో లంబాడీల ఐక్యతకు, గిరిజనోద్ధరణకు పాటుపడుతున్న దశరథ్‌నాయక్ సేవలు గుర్తించి ఆయనకు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినట్లు రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నట్లు దశరథ్‌నాయక్ యువసేన నాయకులు వివరించారు. జాతి కొరకు నిరంతరం శ్రమిస్తున్న దశరథ్‌నాయక్ సేవలు ఎల్‌హెచ్‌పిఎస్‌కు ఎంతో అవసరమని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్‌నాయక్ పేర్కొన్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన దశరథ్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు రాంపాల్‌నాయక్, రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు.

## మహా ధర్నాలో పాల్గొన్న డా. వెన్న ఈశ్వరప్ప




దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న టు వంటి దృశ్చర్యలకు నిరసనగా వికారాబాద్ పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. వేన్న ఈశ్వరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరప్ప మాట్లాడు తూ... బంగ్లాదేశ్ లో ఇస్కాన్ స్వామిజీ చిన్మయ కృష్ణ దాస్ అరెస్టును ఖండిస్తూ హిందువులపై దాడులు వెంటనే ఆపాలని హిందువులపై దాడి చేసిన వారిపై కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, కార్యకర్తలు వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సురేందర్



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః యువత రాజకీయాలలో కీలకం కానునట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ కాంగ్రెస్ తరపున జిల్లాలో ఏ సమస్య ఉన్న పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా శివసేనారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సతీష్ రెడ్డి మండల అధ్యక్షులుగా సురేందర్ ల ప్యానెల్ గెలిలుపొందడం సంతోషంగా ఉందన్నారు. తమపై నమ్మకంతో ఆన్లైన్లో ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. పార్టీలో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు సీనియర్ నాయకులు సలహాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ స్థానిక సంస్థల్లో గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ఓటింగ్ ద్వారా తమ ప్యానెల్ ను బలపరిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుధ్ధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహా భాగ్యమని, ఎంత సంపద ఉన్నా ఇంట్లో ఏ ఒక్కరికైనా ఆరోగ్యం బాగా లేకపోయినా, ఇంటిల్లిపాది ఆనందంగా ఉండలేరని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. పారిశుధ్ధ్య కార్మికులు విధి నిర్వహణలో ఉత్సాహంగా పాల్గొంటూ, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్తలు తీసు కుంటుండాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన విజయ వంతంగా పూర్తి చేసుకున్న సందర్భం గా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవా లలో భాగంగా జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్-28 ఆధ్వర్యంలో జవహర్ నగర్ కాలనీలో పారిశుధ్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పాలన విజయవంతంగా సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవటం అందరికీ ఆనందంగా ఉందన్నారు. జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ లో పని చేసే మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, వైద్యసేవలను వారి ముంగిటకు తేవటం సంతోషకరమన్నారు. ప్రజాపాలన జనరంజ కంగా కొనసాగుతుందని, ఇందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు, ధన్య వాదాలు తెలియజేశారు.ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జి.రాజు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన విజయో త్సవాలలో భాగంగా 'మాక్స్ విజన్' వారి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యులు పారిశుధ్ధ్య కార్మికులకు,నేత్ర,దంత, సాధారణ పరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని, దీనిని వారు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇందుకు సహకరించిన మాక్స్ విజన్ బృందం వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరా న్ని మున్సిపల్ కార్మికులు అందరూ వినియో గించుకొని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలలో పారిశుధ్ధ్య పనులు సంపూ ర్ణంగా నిర్వహించాలన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి అంటే మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. పారిశుధ్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే కాలనీలన్ని పరిశుభ్రంగా ఉంటాయని ఆయన అన్నారు.

## అడవుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



కొడంగల్, డిసెంబరు 4 (మేజర్ న్యూస్ ): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాల విద్యార్థులు బుధవారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూర్ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు అడవుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, అడవులతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ అడవులు, వన్యప్రాణులను సంరక్షించాలన్నారు. అడవుల ద్వారా వర్షాలు పడి వాతావరణం సమతుల్యంగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నేషనల్ అచీవ్మెంట్ పరీక్షలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (డిసెంబర్ 04)ః నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, కేజీబీవీ ఎయిడెడ్ మొత్తం 105 పాఠశాలలో 3, 6, 9 తరగతులకు నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాధికారి రేణుకా దేవి తెలిపారు. 3వ తరగతిలో మొత్తం 37 పాఠశాలల్లో 763 విద్యార్థులు, 6వ తరగతిలో 32 పాఠశాలల్లో 763 మంది విద్యార్థులు అలాగే 9వ తరగతిలో 36 పాఠశాలలకు గాను 969 విద్యార్థులు పరీక్షలను తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో అలాగే సీబీఎస్ఈ బోర్డు ద్వారా ప్రతి పాఠశాలకు నియమితులైన నాస్ పరీక్ష పర్యవేక్షకులు మరియు ఫీల్డ్ ఇన్విస్టిగేటర్ల ఆధ్వర్యంలో నాస్ పరీక్షను విద్యార్థులు రాయడం జరిగిందని ఈ పరీక్ష జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తాను కూడా పర్యవేక్షించడం జరిగిందని నాస్ పరీక్ష ప్రశాంతంగా అందరి సహకారంతో నిర్వహించడం జరిగిందని

## ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేశపావుల వినోద్ కుమార్ గెలుపు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 04): ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేశపావుల వినోద్ కుమార్ గెలుపొందారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్త ఎన్నికల్లో భాగంగా ఘట్కేసర్ మండలానికి నిర్వహించిన ఎన్నికల్లో చౌదరిగుడకు చెందిన కేశపావుల వినోద్ కుమార్, ఘట్కేసర్ కు చెందిన కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డిలుపోటీ చేయగా కేశపావుల వినోద్ కుమార్ భారీ మెజారిటీతో విజయం సాధించా రు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడు తూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నాయకులు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## 6 అబద్ధాలు-66 మోసాలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులకు- రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్, వివేకానంద నగర్, హైదర్ నగర్ డివిజన్లో రవి కుమార్ యాదవ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, కో -కన్వీనర్ మణి భూషణ్, సీనియర్ నాయకులు రామరాజు ,నరేందర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, కేశవ్ నరసింహాచారి, అరుణ్ కుమార్, కుమార్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు.6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచు లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు.

## యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా వస్పుల శ్రీకాంత్



ఆమనగల్లు, మేజర్న్యూస్ (డిసెంబర్ 04): యువజన కాంగ్రెస్ ఆమనగల్లు మండల అధ్యక్షులుగా వస్పుల శ్రీకాంత్ ఎన్నికయ్యాడు. ఈమేరకు యూత్ కాంగ్రెస్లో సభ్యత్వం కలిగినవారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఓటింగ్లో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా ఎన్నికైన వస్పుల శ్రీకాంత్కు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు, ఏఎమ్సి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎగిరిశెట్టి సత్యం, అబ్దుల్ ఖాదర్, బాబా, దశరథం, ఖాదర్ ఖాద్రి, కరీం, ప్రసాద్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంజత్, అశోక్, రాజ్కుమార్, శివ, కుమార్ గౌడ్, శ్రీను, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను గుర్తించండి : జిల్లా సీఈవో కృష్ణారెడ్డి





ఆమనగల్లు, మేజర్న్యూస్(డిసెంబర్ 04):గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా అన్ని పంచాయతీలలో అన్ని వసతులతో కూడిన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని జిల్లా సీఈవో కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారంతో ముగిసిన కుల గణన సర్వే పత్రాలను సేకరించి ట్రంకు బాక్సులలో భద్రపరచాలని ఆదేశించారు. ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణం కోసం పాత క్వార్టర్ భవనాన్ని కూల్చేందుకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో కార్యాలయం ఆవరణలో పాత భవనాలను పరిశీలించి వాటి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేస్తానని ఆయన చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సినేషన్ సెంటర్ ను తనిఖీ చేసి సకాలంలో వ్యాక్సిన్ అందించాలని సూచించారు. మండలంలోని అన్ని నర్సరీ లలో మొక్కల పెంపకానికి చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమాలలో ఎంపీడీవో కుసుమ మాధురి, సీనియర్ అసిస్టెంట్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం ఉచితంగా అందిస్తాం ...

### తెలంగాణ యువశక్తి పార్టీ నేతల వెల్లడి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తమ పార్టీ అధికారం లోకి వస్తే ప్రజలందరికీ విద్యా, వైద్యం ఉచితంగా అందజేస్తామని తెలంగాణ యువశక్తి పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బి. రామ్మోహన్ రెడ్డి ఇతర నేతలతో కలిసి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. సమాజంలో అవినీతి భయంకరంగా విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావంతులు కళ్ళు తెరవకుంటే ఇతర దేశాలకు వలస వెళ్లవలసి వస్తుందని ఆవేదన చెందారు. రానున్న స్థానిక సంస్థలు , జిహెచ్ఎంసి ఎన్నికల్లో తమ పార్టీ పోటీలో నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు తమ పార్టీ అజెండాను విడుదల చేశారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించడం, అన్ని రకాల అవినీతిని అంతం చేయడం, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు, వాతావరణ పరిరక్షణ, వ్యవసాయ, ఆరోగ్య విద్యాభివృద్ధి ,తెలంగాణ సంస్కృతిని సర్వతోబివృద్ధి జరిగే విధంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ టి. నరేందర్, సెక్రటరీ రాజ మల్లయ్య, జాయింట్ సెక్రెటరీ బి